### పుష్పక్ సక్సెస్

రీయూజబుల్ లాంచ్ వెహికిల్ (ఆర్‌ఎల్‌వీ)-ఎల్ఈఎక్స్-02 ద్వారా పునర్వినియోగ వాహన నౌక సాంకేతికతను విజయవంతంగా పరీక్షించినట్టు ఇస్రో మార్చి 22న ప్రకటించింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. 'పుష్పక్' అని పేరు పెట్టిన ఈ వాహక నౌకను భారత వాయుసేనకు చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా 4.5 కి.మీ. ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టారు. అడ్డంకులన్నింటినీ సరిచేసుకుంటూ నిర్దేశించిన విధంగా కచ్చితత్వంతో స్వయంగా ల్యాండ్ అయ్యింది. 2012లో ఇస్రో రూపొందించిన మొదటి వాహక నౌక డిజైన్‌ను జాతీయ రివ్యూ కమిటీ ఖరారు చేసింది. 2016లో మొదటి రీ యూజబుల్ లాంచ్ వెహికిల్‌ను తయారు చేసింది.

# స్వయంకృషితో సివిల్స్ సాధించా

**సమాజానికి సేవ చేయాలంటే సివిల్స్‌తోనే సాధ్యమనే అమ్మ మాటలను ఆశయంగా తీసుకుని. ఒక పక్క ఉద్యోగంలో విధులు నిర్వహిస్తూనే సివిల్స్‌కు ప్రిపేరయ్యింది. తొలి రెండు ప్రయత్నాల్లో విఫలమైనా నిరుత్సాహపడలేదు.. ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టుదలతో చదివి ఆలిండియా 112వ ర్యాంక్ సాధించింది. సివిల్స్‌లో ప్రస్థానం గురించి గాడిపర్తి సాహి దర్శిని నిపుణతో పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లో ...**




- నల్లగొండ జిల్లాలో పుట్టి హైదరాబాద్‌లో పెరిగాను. 1-10 తరగతి వరకు సెయింట్ జోసెఫ్ మలక్‌పేటలో చదివాను. ఇంటర్ దిల్‌సుఖ్‌నగర్‌లోని నారాయణ జూనియర్ కాలేజీ, ఐఐటీ పాట్నాలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాను. నాన్న గిరిధర్ కుంట్లూరులో సన్‌రైజ్ స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. అమ్మ మణిదీపిక హైకోర్టు అడ్వకేట్.

**సివిల్ వైపు రావడానికి కారణం ..**

- చిన్నప్పటి నుంచి సివిల్ సర్వెంట్స్ గురించి అమ్మ చెబుతుండేది. ఇంజినీరింగ్‌లో ఉన్నప్పటి నుంచి అవకాశాలను మెరుగుపరుచుకొనేందుకు ప్రయత్నించాను. మూడో సంవత్సరంలో రీసెర్చ్ కోసం యూఎస్‌లో ఇంటర్న్‌షిప్‌కి వెళ్లాను. అప్పుడు ఒక సందేహం ఉండేది. ఇక్కడే రీసెర్చ్‌లో ఉండాలా లేక భారతదేశంలో సివిల్ సర్వెంట్‌గా ఉండాలా అని. ఈ విషయంపై అమ్మని అడిగితే నీ పూర్తి సామర్థ్యాలను పెట్టి ఎక్కడ పనిచేస్తే మార్పు తీసుకురాగలవో ఆ దారినే ఎంచుకో అని చెప్పింది. ఆలోచిస్తే రీసెర్చ్ చేసి అమెరికాలో సేవ చేయడం కంటే సొంత దేశంలో సివిల్ సర్వెంట్‌గా విధులు నిర్వహిస్తేనే అనుకున్న మార్పు తీసుకురాగలనని నమ్మకం కలిగింది.

**తల్లిదండ్రులే స్ఫూర్తి**

- స్వయంకృషితో ఎదిగిన తల్లిదండ్రులనే ఆదర్శంగా తీసుకున్నాను. కష్టాలకు వెరవకుండా ఎదుర్కొని నిలిచిన సంఘటనలను ఎన్నో చూస్తూ పెరిగాను. వాళ్లలానే ఎంతటి కష్టాన్నయినా ఎదుర్కొని నిరంతరం సమాజంలో మార్పు తీసుకురావడంతో పాటు నా వరకు వీలైనంత సేవ చేయగలను అని ఆలోచించడానికి వాళ్లే కారణం.

**మూడో ప్రయత్నంలో..**

- ఇది మూడో ప్రయత్నం. హిందుస్థాన్ పెట్రోలియంలో ఉద్యోగం చేస్తూనే మొదటి రెండుసార్లు ప్రిలిమ్స్‌లో ఫెయిలయ్యాను. రెండు ప్రయత్నాల్లో కూడా ఎక్కువ (70-75) ప్రశ్నలను అటెంప్ట్ చేయకపోవడంతో ప్రిలిమ్స్ క్లియర్ చెయ్యలేకపోయాను. మూడో ప్రయత్నంలో ఎక్కడ లోపం ఉందో ఆ అంశాలపై దృష్టిసారించి ఈసారి రిస్క్ తీసుకుని ఎక్కువ (90కి పైగా) ప్రశ్నలను అటెంప్ట్ చేసి 112వ ర్యాంక్ సాధించాను.

**ప్రిపరేషన్**

- 2021 నుంచి సివిల్స్‌కి ప్రిపరేషన్ మొదలుపెట్టాను. రోజుకు 10-12 గంటలు కేటాయించాను. ఫ్రీ టైమ్‌లో న్యూస్ చూస్తూ కరెంట్ టాపిక్స్‌ను ఫాలో అయ్యాను. ఒత్తిడి తగ్గించుకోవడానికి బ్యాడ్మింటన్, స్నేహితులతో మాట్లాడటం చేశాను. టాపర్స్ వంటి స్టాండర్డ్ పుస్తకాలను, ఆన్‌లైన్ కంటెంట్, ఒకే రకం పాఠ్యపుస్తకాలను చదవడం కాకుండా సొంతంగా నోట్స్ తయారుచేసుకున్నాను.
- నా ఆప్షనల్ సబ్జెక్ట్ ఆంత్రోపాలజీ
- పాలిటీ- లక్ష్మీకాంత్, ఎకనామిక్స్- మృణాల్ సార్ నోట్స్, హిస్టరీ (యాన్షియంట్, మిడీవల్)- ఎన్‌సీఈఆర్‌టీ (పాతవి), ఆర్ట్ అండ్ కల్చర్- మిథున్ సింఘానియా, 11వ తరగతి NCERT, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోసం PMF IAS మెటీరియల్, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ కోసం విజన్ ఐఏఎస్ పీటీ 365 మ్యాగజైన్ చదివాను.
- మెయిన్స్‌కి టాపిక్ ప్రకారం చదువుకుంటూ ప్రీవియస్ క్వశ్చన్ పేపర్స్‌ను, కరెంట్ అఫైర్స్ కోసం ఆన్‌లైన్‌లో లభించే మంత్లీ ఫ్రీ మ్యాగజైన్స్ రిసోర్స్ నుంచి కావాల్సిన అంశాలను సేకరించి నోట్స్‌గా రాసుకున్నాను.

**ఇంటర్వ్యూ**

- శీల్‌వర్ధన్ ప్యానెల్ ఇంటర్వ్యూ చేసింది. సుమారు 35 నిమిషాలు జరిగింది. ఎక్కువగా ఇంటర్నేషనల్ అఫైర్స్‌పై ప్రశ్నలు అడిగారు. డిగ్రీ సివిల్ ఇంజినీరింగ్ కాబట్టి తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి, 2 బీహెచ్‌కే ఇండ్లకు ఫౌండేషన్ ఎలా ఉండాలి వంటి ప్రశ్నలు అడిగారు. చిన్నప్పుడు మోడల్ యునైటెడ్ నేషన్స్‌లో డెలిగేట్‌గా పార్టిసిపేట్ చేశాను. ఆ విషయాన్ని నా DAF (Detailed Application Form) చూసి నేటి యూఎస్ గురించి వాటితో భారత్ సంబంధాల గురించి అడిగారు. నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో ఫండెడ్ రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌లో ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్‌పై రీసెర్చ్ చేశాను. దానికి సంబంధించి అక్కడ విద్యాసంస్థలైన ఐవీలీ కాలేజీలను, ఇక్కడి ఐఐటీలను పోలుస్తూ చెప్పమన్నారు.

**నోట్స్ ప్రిపరేషన్‌కు**


- క్లారిటీ ఫర్ యూపీఎస్సీ బుక్- డా. శివిన్
- **ఫ్రీ యూట్యూబ్ చానళ్లు:** అఖిల్ బుద్ధి, అండర్‌స్టాండ్ యూపీఎస్సీ
- **మ్యాగజైన్స్:** విజన్ ఐఏఎస్
- **వెబ్‌సైట్ :** ఫోరం ఐఏఎస్

**కోచింగ్ తప్పనిసరి కాదు**

- ఇంతకుముందు లాగా కంటెంట్ దొరకడం కష్టమేం కాదు. నేడు ఇంటర్నెట్ వల్ల ఇంట్లో నుంచే ఎంతో రిసోర్స్‌ను సులువుగా పొందగలుగుతున్నాం. కోచింగ్ కంటే కూడా సెల్ఫ్ ప్రిపరేషన్ ఎంతో ముఖ్యం. చాలామంది టాపర్స్ వారి అనుభవాలను, ప్రిపరేషన్ పద్ధతులను, టిప్స్, టెక్నిక్స్‌ను వారి సొంత యూట్యూబ్ చానళ్లలో పొందుపరుస్తున్నారు. వాటి నుంచి సులభంగా ఎంతో ఉన్నతమైన సమాచారాన్ని వినియోగించుకోవచ్చు. ఒక రకంగా నేడు సోషల్ మీడియాలో ర్యాంకర్లు అందరూ తమ సొంత సోషల్ అకౌంట్స్‌లో పొందుపరిచే సమాచారంతో ఉచితంగా కోచింగ్ ఇస్తున్నారనే చెప్పుకోవచ్చు. ప్రిలిమ్స్‌కు మెయిన్స్‌కి మధ్య ప్రిపరేషన్‌కు తక్కువ సమయం ఉంటుంది. కాబట్టి కచ్చితమైన ప్రణాళికతో పాటు పట్టుదల, అంకితభావంతో ఉచితంగా లభించే ఇన్ని మార్గాలను వినియోగించుకుంటే సొంతంగా కోచింగ్ అవసరం లేకుండానే ర్యాంక్ సాధించవచ్చు.

**గ్రామీణ అభ్యర్థుల కోసం..**

- నేటి ఆన్‌లైన్ కల్చర్ రోజుల్లో ఎటువంటివారైనా, ఏ ప్రాంతానికి చెందిన వారైనా ఎటువంటి అవకాశాన్నైనా అందుకోవడానికి వసతులు, మార్గాలు ఎంతో సులభమయ్యాయి. వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే శ్రద్ధ, పరిజ్ఞానం, పట్టుదల ఉండాలి. ఐఏఎస్‌లు 'ఎంఏసీఎస్' అనే ఆన్‌లైన్ ఇనిషియేటివ్స్ వంటి సంస్థలను నడుపుతున్నారు. ఈ ఇనిషియేటివ్‌తో ఎంతోమంది ఆర్థికంగా వెనుకబడిన ప్రిలిమ్స్ పాసైనవారికి మెయిన్స్, ఇంటర్వ్యూకి వసతితో పాటు ప్రిపరేషన్, ట్రైనింగ్ ఇస్తున్నారు.




**ఆశయం**

- దేశానికి నా వంతుగా ఏదో ఒక సేవను అందించాలనే సివిల్స్‌లో ర్యాంక్ సాధించాను. ఉద్యోగంలో చేరాక.. స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించడమే ప్రధాన ధ్యేయం. రూరల్ డెవలప్‌మెంట్ మొత్తం ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడింది. కాబట్టి తరువాత రూరల్ పారిశ్రామికీకరణపై దృష్టి పెట్టి రూరల్ ప్రాంతాల నుంచి ఎంట్రప్రెన్యూర్స్‌ను తయారు చేయాలనుకుంటున్నాను. ఆసక్తి చూపిన వారికి ప్రభుత్వం తరఫున బ్రాండింగ్ సపోర్ట్, ఆఫీసు, పరికరాలు, మార్కెటింగ్ సపోర్ట్ వంటివి అందిస్తాను. దీనివల్ల భవిష్యత్తులో ఎంతో మందికి ఉపాధి లభించడంతో పాటు పల్లెలు కూడా అభివృద్ధి చెందుతాయి. కాబట్టి ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మార్పులు తీసుకురావాలనేదే నా ఆశయం.

ఏవీ సాయి ఈశ్వర్

# పట్టువదలకుండా ప్రయత్నం.. నెరవేరిన లక్ష్యం

**చిన్నప్పటి నుంచి అన్నింటిలో టాపర్, ఐఐటీలో చదివి క్యాంపస్ ప్లేస్‌మెంట్ వద్దనుకుని తనకు ఇష్టమైన ప్రజాసేవ కోసం సివిల్స్ బాట పట్టి, పట్టువదలని విక్రమార్కుడిలా 196వ ర్యాంక్ సాధించిన గడ్డం అక్షయ్ దీపక్ నిపుణ ప్రతినిధితో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లో..**

**కుటుంబ నేపథ్యం**

- మాది హైదరాబాద్. నాన్న దీపక్. గతంలో బిజినెస్ చేసేవారు. అమ్మ మాధవీ దీపక్. రిటైర్డ్ లెక్చరర్. అన్న అనురాగ్ దీపక్, యూఎస్‌లో కార్డియాలజిస్ట్.
- 1-10వ తరగతి వరకు బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివాను. మాదాపూర్ శ్రీచైతన్యలో ఇంటర్, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో డ్యూయల్ డిగ్రీ (బీటెక్+ ఎంటెక్) ఓషనోగ్రఫీ అండ్ నేవల్ ఇంజినీరింగ్ పూర్తిచేశాను. నా డిపార్ట్‌మెంట్‌లో టాపర్‌గా నిలిచాను.
- క్యాంపస్ ప్లేస్‌మెంట్ వచ్చింది కానీ వెళ్లలేదు. కెనడాలో మూడు నెలల ఇంటర్న్‌షిప్ చేశాను.

**సివిల్స్ వైపు ఎందుకంటే..**

- అమ్మ 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసింది. అప్పుడే తెలిసింది ఇంజినీర్, డాక్టర్ ఇవే కాకుండా పబ్లిక్ సర్వీస్ ద్వారా సొసైటీని ఇంపాక్ట్ చేయవచ్చని. కాలేజీకి వెళ్లిన తర్వాతన నాకు పబ్లిక్ సర్వీస్ చేయాలనే కోరిక మరింత దృఢంగా మారింది. ఇంటర్న్‌షిప్ కోసం కెనడా వెళ్లి వచ్చిన తర్వాత కార్పొరేట్ జాబ్స్ నాకు సరిపోవు, నా మనస్తత్వానికి సివిల్స్ బెస్ట్ అనిపించింది.

**సివిల్స్ ప్రస్థానం**

- 2016లో ఐఐటీలో చదువు పూర్తికాగానే 2017లో సివిల్స్ రాశాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఐదుసార్లు మెయిన్స్, నాలుగుసార్లు ఇంటర్వ్యూ వరకు వెళ్లాను. ప్రతిసారి దగ్గర్లోకి వచ్చి సర్వీస్ మిస్ అయ్యేది. 2022లో ఐడీఏఎస్ (డిఫెన్స్ అకౌంట్స్)లో ఆఫీసర్‌గా సర్వీస్ జాబ్ వచ్చింది. ప్రస్తుతం ఫరీదాబాద్‌లోని ఏజేఎన్ఐఎఫ్ఎంలో శిక్షణలో ఉన్నాను. ఈసారి 196వ ర్యాంక్ సాధించాను.

**ప్రిపరేషన్..**

- నాలుగు బ్రాడ్ థింగ్స్ పెట్టుకున్నాను. వాటిలో మొదటి పిల్లర్.. స్టాటిక్ పోర్షన్ అంటే జాగ్రఫీ, హిస్టరీ, ఎకానమీ, పాలిటీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ తదితరాలు. చిన్నప్పటి నుంచి చదివినవి కావడంతో ఆ అంశాల్లో బాగా స్ట్రాంగ్‌గా ఉన్నాను. రెండో పిల్లర్‌గా టెస్ట్ పేపర్స్ రాశాను. వేర్వేరు ఇన్‌స్టిట్యూట్స్ టెస్ట్ పేపర్స్ రాయాలి. దీనివల్ల చదివిన అంశాలను టెస్ట్ చేసుకోవడం జరుగుతుంది.
- మూడో పిల్లర్ వచ్చేసి కరెంట్ అఫైర్స్. దీనికోసం న్యూస్ పేపర్స్‌తోపాటు విజన్ పీటీ 365 మ్యాగజైన్ చదివాను. సివిల్స్ ప్రిపేరయ్యే వారు మార్కెట్‌లో దొరికే ప్రామాణిక కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్స్ ప్రిపేర్ కావాలి.

మిగతా 6వ పేజీలో..

